విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
శనివారం 8 జూన్ 2024 8పేజీలు

ముక్కంటి ఆలయంలో

ప్రక్షాళన

గోశాలకు ఏఈవో ధనపాల్

పబ్లికేషన్ స్టాల్‌కు చేజర్ల హరికృష్ణ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రక్షాళన మొదలైంది. వైసీపీ హయాంలో అంతా తామై ఆలయంలో చక్రం తిప్పిన ఏఈవో ధనపాల్, హరి తాభివృద్ధి విభాగంలో కాంట్రాక్టు ఉద్యోగి చేజర్ల హరికృష్ణను ఎలాంటి ప్రాధాన్యత లేని చోటుకు బదిలీ చేశారు. ఏఈవో ధనపాల్ ను గోశాల నిర్వహణ బాధ్యతను అప్పగించారు. ఇంత కాలం ఈవో సీసీగా ఉన్న చేజర్ల హరి కృష్ణను సుపథమండపం వద్ద పబ్లికేషన్ స్టాల్ కు బదిలీ చేశారు. ఏఈవో ధనపాల్, హరితాభివృద్ధి కాం ట్రాక్టు ఉద్యోగి చేజర్ల హరికృష్ణ ఇద్దరూ ఇంతకాలం తాజా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అండ చూసుకుని రెచ్చి పోయారు. ఆలయ ఉద్యో గులను చాలా ఇబ్బందులకు గురిచేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారులు కూడా వీరిద్దరూ చెప్పినట్లే చేయాల్సి వచ్చేది. ధనపాల్, హరికృష్ణ తాము ఆలయ ఉద్యోగులం అనే మాట పూర్తిగా మరచి పోయి... వైసీపీ నాయకుల్లా వ్యవహరించారు. బియ్యపు మధుసూదన్ రెడ్డి ఏం చెబితే అది చేస్తూ వచ్చారు. వీరికి భయపడి ఆలయ ఉద్యో గులు ఎవరూ నోరు మెదిపే వారు కాదు. ఆలయ ఉద్యోగులు ఎవరెవరు ఎక్కడ విధులు నిర్వర్తించాలో వీరిద్దరే నిర్ణయించే వారు. దళారీ వ్యవస్థను బాగా ప్రోత్సహిం చారు. ముఖ్యంగా హరితాభివృద్ధి కాం ట్రాక్టు ఉద్యోగి చేజర్ల హరికృష్ణ ఆలయం మొత్తం తనదే అనే విధంగా విర్రవీగాడు.

వార్త 2లో

సంయమనం పాటించాలి

- రాజకీయ నాయకులు, కార్యకర్తలకు డీఎస్పీ సూచన

విశాలాంధ్ర - గూడూరు : ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతర పరిణామాలలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో వర్గాల మధ్య విభేదాలు, హింసాత్మక ఘటనలు జరిగిన విషయం సామాజిక మాధ్య మాలలోనూ, ఎలక్ట్రానిక్ మీడి యాలో, పత్రికలలోనూ అంద రూ చూసే ఉంటామని, ఈ నేపథ్యంలో గూడూరులో అందరూ సంయమనం పాటిం చాలని డీఎస్పీ ఎం. సూర్య నారాయణ రెడ్డి రాజకీయ నాయ కులు, కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం ఆయన సామాజిక మాధ్యమం వేదికగా పట్టణ ప్రజలకు పలు సూచనలు చేశారు. అనవసరంగా ఆవేశాలు, బావోద్వేగాలతో హింస చెలరేగే విధంగా ప్రవర్తించవద్దని సూచించారు. గతంలో తమను ఎవరో అణచి వేశారనే భావనతో, ఇప్పుడు ప్రతీకార చర్యలకు పాల్పడవద్దన్నారు. ఎక్కడివారినో, వేరే ప్రాంతం వారినో చూసి మన ప్రాంతంలో లేని కొత్త అనాగరిక చర్యలను, కొత్త పోకడలను తెచ్చి అనవసరంగా వర్గాలను మధ్య చిచ్చు రేగే విధంగా చేయకూడదన్నారు.శాంతియుత వాతావరణానికి భంగం కలిగించకూడదన్నారు. ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉంటాయన్నారు. చట్టపరిధిలో ఉన్న పరిష్కార మార్గాలను అనుసరించాలన్నారు.కోపతాపాలకు పోయి హింసా ప్రవృత్తికి పాల్పడవద్దన్నారు. చట్ట పరిధిలో అందరూ సమానమే అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రౌడీయిజం, దౌర్జన్యం వంటివి ఎవరు చేసినా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శాంతి భద్రతల పరిరక్షణలో ఎప్పటిలాగే జిల్లా ప్రజలు అందరూ పోలీస్ వారికి సహకరించాల్సిందిగా కోరారు.

వైభవంగా శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత

వేణుగోపాలస్వామి పుష్పయాగం

విశాలాంధ్ర- కార్వేటినగరం: శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో శుక్రవారం పుష్పయాగ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మధ్యాహ్నం 1.30 నుండి ఆలయంలో అర్చకుల వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగా జరిగింది. తులసి, చామంతి, గన్నేరు, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, రోజా, తామర, కలువ, మొగలిరేకులతో స్వామి, అమ్మవార్లకు యాగం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని అర్చకులు తెలిపారు.పుష్పయాగం అనంతరం రాత్రి 7 నుంచి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈఓ పార్థసారథి, సూపరింటెండెంట్ సోమ శేఖర్, ఇతర అధికా రులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా తరగతులు నిర్వహిస్తున్న

శ్రీ చైతన్య స్కూల్‌ని మూసివేయాలి

అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న స్కూల్‌ని సీజ్ చేయాలి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి

విశాలాంధ్ర -తిరుపతి : స్థానిక తిరుపతి లోని కోమలి రెడ్డి సర్కిల్ పక్కన వున్నా శ్రీ చైతన్య స్కూల్ ముందు ఏఐఎస్ఎఫ్ అద్వర్యం లో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బండి చలపతి, ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఈ నెల 11 నుంచి పాఠశాలలు ప్రారంభించలని ప్రభుత్వం చేపిన వాటిని పక్కన పెట్టి నిబంధనలకి వ్యతిరేకంగా

2లో

ఎస్వీయూ విసిపై

చర్యలు తీసుకోవాలి

- తెలుగు యువత డిమాండ్..

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి లోని ఎస్. వి యూనివర్సిటీలో గత ఐదు సంవత్సరాలుగా జరిగిన అక్రమ నియామకాలు , అక్రమ పదోన్నతులపై మరియు నిధుల దుర్వినియోగంపై న్యాయ విచారణ జరిపించి .... అక్రమాలకు పాల్పడిన ఎస్వీయూ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని.... తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్ డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో శుక్రవారం మీడియా ముందు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధులు శేషాద్రి నాయుడు , రామ్మోహన్ తదితరులతో కలిసి ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ అక్రమాలపై గవర్నర్ కు లేక కూడా రాశామని తెలియజేశారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో విద్యా మండళ్ళ లో జరిగిన అరాచకాలు , అవకతవక లపై విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి) ఆలయ ప్రధాన అర్చకులు మొదలుకుని ఆలయ ఉద్యోగులు ఎవరైనా సరే ఇతనికి సలాం కొట్టాల్సిందే. లేదంటే రాజకీయ ఒత్తిళ్లతో వారిని ప్రాధాన్యత లేని చోటుకు బదిలీ చేయించేవాడు. ఈయన వలన ముక్కంటి ఆలయ ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడ్డారు. హరికృష్ణ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులును కానీ... మండలి సభ్యులను కానీ లెక్క చేసే వాడు కాదు. వైసీపీ కార్యాలయం నుంచి ఏమి చెబితే అది అమలు చేసే వాడు. ఈ కారణంగా చాలా మంది ఇబ్బందులు పడ్డారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులుగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజయం సాధించడంతో ఇంతకాలం వైసీపీ నేతలతో అంటకాగిన ఆలయ ఉద్యోగులపై చర్యలకు ఉపక్రమించారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన మరుదినం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనానికి విచ్చేశారు. దర్శనం అనంతరం కొద్దిసేపు ఆలయ పరిపాలన భవనంలో ఈవో ఎస్వీ నాగేశ్వరరావు సమక్షంలో ఉద్యోగులతో మాట్లాడారు. ఇకపై ఆలయ ఉద్యోగులు తమ తీరు మార్చుకోవాలని సూచించారు. దేవదాయ చట్ట ప్రకారం అందరూ విధులు నిర్వర్తించాలని చెప్పారు. ఆలయానికి చెడ్డపేరు తెచ్చే వారిపై చర్యలకు ఉపక్రమించాలని ఈవో ఎస్వీ నాగేశ్వరరావును ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో పలువురిని బదిలీ చేస్తూ ఈవో ఎస్వీ నాగేశ్వరరావు గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వస్తాయని కూడా ఆయన పేర్కొన్నారు. ఎన్ ఆర్ కృష్ణారెడ్డికి మాస్టర్ ప్లాన్, మీడియా పాయింట్, అన్నదానం, జనరల్ విభాగాల బాధ్యతలు అప్పగించారు. పి.లోకేష్ బాబుకు మెయిన్ టెంపుల్, డీసీబీ బాద్యతలు అప్పగించారు. ఏఈవో ధనపాల్ ను గోశాలకు బదిలీ చేశారు. రాజేశేఖర్ ను ఎస్టాబ్లిష్ మెంటుకు పంపారు. కె.ప్రదీప్ రెడ్డిని ఈవో సీసీగా నియమించారు. సి.అన్వేష్ కు లీగల్, ల్యాండ్స్, స్కిట్, నర్సింగ్ బాధ్యతలు అప్పగించారు. కె.మహేష్ కు క్యాషియర్ బాధ్యతలు ఇచ్చారు. హరితాభివృద్ధి కాంట్రాక్టు ఉద్యోగి చేజర్ల హరికృష్ణకు పబ్లికేషన్ స్టాల్ కు పంపారు. అనిల్ బాబును వాచ్ అండ్ వార్డు, సీహెచ్ మయూర్ కుమార్ ను అసిస్టెంటు స్టేషనరీ వింగ్, వై.సుధీర్ ను రైల్వేస్టేషన్ సమాచార కేంద్రానికి, ఎన్. కే.కిరణ్ కుమార్ ను వీఐపీ లాంజ్ కు బదిలీ చేశారు. త్వరలో మరిన్ని బదిలీలు ఉండే అవకాశం ఉంది. శ్రీకాళహస్తీశ్వర ఆలయ పాలన గాడిలో పట్టుదలతో ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పట్టుదలతో ఉండటంతో ఇంతకాలం అక్కడ పెత్తనం చేసిన వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఆలయ ప్రతిష్టను కాపాడటానికి నూతన ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చర్యలు తీసుకోవాలని ముక్కంటి భక్తులు కోరుతున్నారు.

శ్రీ చైతన్య స్కూల్‌ని మూసివేయాలి

(మొదటి పేజీ తరువాయి) పీఆర్ఓ వ్యవస్థ ద్వారా తల్లిదండ్రులను మోసం చేస్తున్న రంగు రంగుల కరపత్రాలు, బ్యానర్ లు వేసి వేలాది రూపాయిల ఫీజులు రూపాన వసూలు చేస్తున్నారని, మరో వైపు స్కూల్ పరిసర ప్రంతల్లో ఎటువంటి నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ యూనిఫామ్, షూస్, బెల్ట్ లు అమ్మ కూడదని చేపిన ఒకొక్క విద్యార్థి దగ్గర నుంచి 13000 నుంచి 20000 వేల వరకు కేవలం బుక్స్ పేరుతో వసూలు చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు దున్నపోతు మీద నీళ్లు పోసనట్లు వ్యవహారిస్తున్నారని అన్నారు.తిరుపతి నగరం లో దాదాపుగా 7 స్కూల్ పైగా శ్రీ చైతన్య స్కూల్స్ కి అనుమతి లేదని, విశాలామైన గ్రౌండ్ లేదని కొన్ని స్కూల్ బిల్డింగ్ లకు ఫైర్ అనుమతి లేదని క్వాలిఫైడ్ టీచర్స్ లేకుండా తరగతులు నిర్వహిస్తు, ఒకొక్క తరగతి గదికి ఉండవలసిన నిబంధన లు పాటించకుండా, కనీసం ల్యాబ్, లైబ్రరీ, వసతులు లేని శ్రీ చైతన్య స్కూల్ ముందు రేపు నుంచి ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమంలు నిర్వహిస్తామని తెలియ చేసారు.స్పందించిన జిల్లా విద్య శాఖ అధికారులు బుక్స్ అమ్ముతున్న రూమ్ ని సీజ్ చేయడం తో ధర్నా ముగించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, హరి కృష్ణ, ఓం రాజ్, వినయ్, చంద్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బుద్ధప్రసాద్ ను కలిసిన తులసీనాదం నాయుడు

విశాలాంధ్ర - గంగవరం : తెలుగు తల్లి ముద్దుబిడ్డ,తెలుగు భాషాభిమాని,అవనిగడ్డ శాసనసభ్యులుగా ఎన్నికైన శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ను అవనిగడ్డలోని వారి స్వగృహంలో కలిసి తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసి నాదం నాయుడు సత్కరించారు.

ధర్మారెడ్డికి శిక్ష తప్పదు: టిడిపి నేత వినుకొండ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర -తిరుపతి : తిరుమల తిరుపతి దేవస్థానం లాంటి ధార్మిక సంస్థను అప్రతిష్ట పాలు చేసిన ధర్మారెడ్డికి శిక్ష తప్పదని , తెలుగుదేశం పార్టీ ఏపీ టిడిపి పరిశీలకులు ఇనుకొండ సుబ్రహ్మణ్యం జోస్యం చెప్పారు. టిడిపి నాయకులు చంద్ర , ప్రసాద్ , హరి బాబు , మురళీకృష్ణ , హనుమంత్ రెడ్డి తదితరులతో కలిసి ఇనుకొండ మాట్లాడుతూ వైసిపి పాలనలో జగన్ రెడ్డి ఆయన సామాజిక వర్గాన్ని అధికార ప్రధాన పాలన విభాగాలలో హెూదాలను కల్పించి.. అవినీతి పాలన సాధించుకోవడానికి పెద్దపీట వేశారన్నారు. వైసీపీకి 40 శాతం ఓట్లు కూడా వేయని పరిస్థితి కలిగిందన్నారు. అది కూడా 11 స్థానాలకు రాష్ట ప్రజలు వైసీపీకి పరిమితం చేశారని ఎద్దేవా చేశారు. టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు అందులో ఎమ్మెల్యే రోజాకువాటా... ఇలా అన్నింటిలోనూ అవినీతి జరిగిందని ఆరోపించారు. చివరికి తిరుమల కళ్యాణ కట్ట కూడా అవినీతి కూపంగా మారిం దన్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా వైకాపా దోచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని ఫలితమే ఉమ్మడి బిజెపి , టిడిపి , జనసేన ల కూటమి పాలన రావడానికి కారణమైందని స్పష్టం చేశారు.

ప్రజల వెంటే ఆరని సైన్యం..

- ఆరని శివకుమార్ హామీ..

విశాలాంధ్ర -తిరుపతి : గత ఐదేళ్ల వైకాపా పాలనలో తిరుమల తిరుపతి దోపిడికి గురైందని... ప్రజలంతా మమేకమైతే ... జనసేన పార్టీ ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు అండగా నిలబడి న్యాయం చేయడానికి నడుం బిగించారని శ్రీనివాసులు .... ఆరని శ్రీనివాసులు కుమారుడు శివకుమార్ తిరుపతి ప్రజలకు హామీ ఇచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో శుక్రవారం మీడియా ముందు జనసేన పార్టీ తిరుపతి కార్పోరేటర్లు ఆర్ సి మునికృష్ణ , అనిత . రేవతి . కల్పన , నారాయణ తదితరుల తో కలిసి ఆరని శివకుమార్ మాట్లాడుతూ... మాస్టర్ ప్లాన్ రోడ్ల కు సంబంధించిన టి డి ఆర్ బాండ్లు అందని వారికి న్యాయం చేస్తామన్నారు. తాము గత నాలుగు దశాబ్దాలుగా కాంట్రాక్టు వృత్తిలో ఉన్నామన్నారు. తిరుపతిలో కరకంబాడి రోడ్డు తదితర ఎన్నో రోడ్లను నిర్మించామన్నారు. ఈ నిర్మాణాల విషయంలో తమకు అనుభవం ఎక్కువ అన్నారు. వైకాపా పాలనలో వేసిన రోడ్లు అందులో కమిషన్ రూపంలో జరిగిన అవినీతి.. వాటినంత కక్కించి ప్రజాధనానికి న్యాయం చేస్తామన్నారు. నిన్నటి వరకు ఒక ఎత్తు .. నేటి నుండి మరో ఎత్తు అని తెలియజేశారు. అవినీతికి గురైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని ఆరని స్పష్టం చేశారు.

ఎల్లప్పగుంటకు ఎసరు

విశాలాంధ్ర -తొట్టంబేడు: శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన ఆస్తులను కాపాడడంలో అటు అధికారులు, ఇటు ధర్మకర్తల మండలి పూర్తిగా విఫలమైంది. ఆస్తులు ఒక్కొక్కటిగా అన్యాక్రాంతం అవుతున్నా ఎవరూ స్పందించడం లేదు. కఠిన చర్యలు తీసుకోవడం లేదు. తాజాగా గిరి ప్రదక్షిణం మార్గంలోని ఎల్లప్ప గుంటను కొందరు ఆక్రమిస్తున్నారు. తొట్టంబేడు మండలం చిట్టత్తూరు రెవెన్యూకు సంబంధించిన ఎల్లప్పగుంటను, దానికి సమీపంలోని భూమిని చదును చేసే కార్యక్రమం జరుగుతోంది. ఆలయ ఆస్తులను కాపాడాల్సిన ఒక ధర్మకర్త తన డ్రైవర్ పేరుతో ఆక్రమణకు దిగినట్లు సమాచారం. ఇందుకు కొందరు సిబ్బంది కూడా సహకరిస్తున్నారని అంటున్నారు. రూ.16 కోట్లుతో గిరి ప్రదక్షిణలో సిమెంట్ రోడ్డు నిర్మాణం జరిగింది. దీంతో ఈ ప్రాంతంలో భూమి విలువ బాగా పెరిగింది. ఇదే అదనుగా గుంటను, సమీపంలోని భూమిని ఆక్రమించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికి సమీపంలోనే గుగ్గుళ్లవ్వ విగ్రహం, అతిథి మండపం ఉన్నాయి. అధికారులు ఇప్పటికైనా పరిశీలించి చర్యలు తీసుకొని విలువైన స్థలాన్ని కాపాడాల్సి ఉంది.

ఘనంగా సత్రవాడ ప్రవీణ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు సత్రవాడ ముని రామయ్య తనయుడు, టీడీపీ యువనేత సత్రవాడ ప్రవీణ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సత్రవాడ ప్రవీణ్ జన్మదినం పురస్కరించుకుని ఆయన అభిమానులు గజమాల, దుశ్శాలువతో సత్కరించారు. అదేవిధంగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు ప్రవీణ్ ఇలాంటి జన్మదినాలు మరెన్నోజరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు తనయులు ఎస్సీవీ దిలీప్ నాయుడు, మాజీ సర్పంచ్ ధనుంజయ నాయుడు, ప్రకాష్ నాయుడు, ప్రసాద్ నాయుడు, సురేష్ నాయుడు, ఢిల్లీ ప్రతాప్, రాజా నాయుడు, సుదర్శన్ నాయుడు, మోహన్ నాయుడు, చందు, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఓటమితో కుంగిపోయేది లేదు గెలుపు కోసం కృషి చేస్తాం!

విశాలాంధ్ర - పుంగనూరు: భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ గురువారం రోజున ప్రెస్ నోట్ రిలీజ్ చేయడం జరిగింది. అందులో ఆయన మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్నికైన ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రికి మంత్రులకు శాసనసభ్యులకు పార్లమెంట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు నియంత పాలనకు చమర గీతం పాడిన రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు భారత చైతన్య యువజన పార్టీ ఓటమితో కుంగిపోయేది లేదని ప్రజల సంక్షేమం అభివృద్ధి రాష్ట్ర భవిష్యత్తు లక్ష్యంగా పుట్టిన పార్టీ భారత యువజన పార్టీ అని ఆయన అన్నారు రానున్న రోజుల్లో విజయం కోసం పోరాటం చేస్తామే తప్ప ఓటమితో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని రాబోయే రోజుల్లో పార్టీ విజయం కోసం అనేక అంశాలతో ముందుకు వెళ్లి ప్రజలును మేప్పించడం జరుగుతుందన్నారు.

వైష్ణవి దేవి కరుణించి కాపాడు తల్లి

విశాలాంధ్ర - చౌడేపల్లి : వైష్ణవి దేవి మమ్ములను కరుణించి కాపాడు తల్లి అంటూ భక్తులు మోకరిల్లారు మండలంలోని పంచాయతీ కేంద్రం పుధిపట్లలో గల స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో విశేష పూజలు జరిగాయి శుక్రవారం ఆలయ అర్చకురాలు ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకము విశేష అలంకరణ నిర్వహించారు దిన దినాభివృద్ధి జరుగుతున్న ఆలయంలో నాగ భైరవ వీరాంజనేయ స్వామి విగ్రహాలకు పూజలు జరిగాయి ఈ ప్రాంతం నుంచే కాకుండా చుట్టుపక్కల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ నిర్మాణ కర్త వినోద్ కుమార్ రెడ్డి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

ఎస్సీ,ఎస్టీలను విస్మరించినందుకే వైసీపీ ఓటమి

విశాలాంధ్ర - చిత్తూరు : ఎస్సీ ఎస్టీలను విస్మరించడంతోనే జగన్మోహన్ రెడ్డి పతనమయ్యాడని సమతా సైనిక్ దళ్ నాయకులు ఆరోపించారు. సమతా సైనిక్ దళ్ నాయకులు శుక్రవారం చిత్తూరు ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమతా సైనిక్ దళ్ ఉపాధ్యక్షుడు ఆమూరు సుధాకర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల సంక్షేమాన్ని జగన్మోహన్ రెడ్డి పూర్తిగా విస్మరించారన్నారు..ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కోసం అమలవుతున్న సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయి పేదలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు.ఈ ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీలందరూ వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఈ మీడియా సమావేశంలో సమత సైనిక్ దళ్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న భాస్కర్ ప్రభాకర్ తదితరుపాల్గొన్నారు.

తెలుగు భాషా పరిరక్షణకు కృషి చేయాలి

విశాలాంధ్ర - గంగవరం : తెలుగు భాషా పరిరక్షణకు కృషి చేయాలని పూర్వ తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షులు, ఉపసభాపతి,ప్రస్తుత అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ కు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష, కార్యదర్శులు పి.తులసి నాథం నాయుడు, పుష్పలు వినతి పత్రం అందించారు.శుక్రవారం అవనిగడ్డ లోని వారి నూతన విద్యా విధానం ప్రకారం పాఠశాల స్థాయి లో మాతృభాషా మాధ్యంలో బోధన జరిగేలా చర్యలు తీసుకునేలా కృషి చేయాలని కోరారు.

చిత్తూరులో బిజెపి సంబరాలు

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో శుక్రవారం బిజెపి నాయకులు కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. ఎన్డీఏ కూటమి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన సందర్భంగా పలువురు నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు దుర్గా రామ కృష్ణ వెంకటేష్ చౌదరి జగదీశ్వర్ నాయుడు పలువురు బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరము...

విశాలాంధ్ర - వి.కోట: మండలంలోని శాఖ గ్రంథాలయలంలో గత నెల పదహైదవ తేదీ నుండి జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం శుక్రవారం నాటితో ముగిసింది.ఈ సందర్భంగా 22 రోజుల పాటు శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులతో ప్రతి రోజు యోగా, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్ ,మ్యూజికల్ చైర్స్ వంటి వివిధ పోటీలు నిర్వహించారు. వివిధ అంశాల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులలో స్పోకెన్ ఇంగ్లీష్ లోజె. ప్రణవి , బాలాజీ, జె. అనిరుధ్. డ్రాయింగ్ లో చేతన్ రావ్, హాజీరా, కుల్సుమ్, మ్యూజికల్ చైర్స్ ఉమర్, అక్మల్, జైనబ్ లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళా భారతి ఫౌండేషన్ అధ్యక్షులు డా. వి. రఘుపతి మాట్లాడుతూ ఆడే పాడే వయసులో పిల్లలు క్రీడలతో పాటు కొంత సమయాన్ని గ్రంథాలయంలో గడిపితే ప్రపంచ జ్ఞానాన్ని పొందవచ్చన్నారు. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది మొహమ్మద్ వహాబ్ పాల్గొన్నారు.

టీడీపీ జోలికొస్తే వదలం

సిలికా, క్వార్ట్జ్, గ్రావెల్ అవినీతిని వెలికి తీస్తాం - ఒక్కొక్కటిగా నియోజకవర్గ సమస్యలన్నీ పరిష్కరిస్తాం

వైసీపీ నుండి స్వార్థ రాజకీయ నాయకులను చేర్చుకోం - కూటమి నాయకుల సేవలను మరువం

ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ స్పష్టం

విశాలాంధ్ర - గూడూరు : కక్ష సాధింపు చర్యలకు తాము పూర్తిగా వ్యతిరేకమని గూడూరు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం గూడూరు గమళ్లపాలెంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసులు వైసీపీ అధికారంలో ఉంటే టీడీపీ నాయకులను సాధించడం అలాగే టీడీపీ అధికారంలో ఉంటే వైసీపీ నాయకులను సాధించడాన్ని మానుకోవాలని హితవు పలికారు. తాము కచ్చితంగా కక్ష సాధింపు చర్యలకు వ్యతిరేకమన్నారు. అయితే అదే సమయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తల జోలికొస్తే వదిలిపెట్ట మన్నారు. ప్రజలను విస్మరిస్తే ఫలితం ఇలా ఉంటుందని ఓటర్లు తేల్చి చెప్పారన్నారు. ఐదేళ్ల పాలనను భయం, బాధ్యతతో జాగ్రత్తగా నిర్వహిస్తానన్నారు. అలాగే నియోజకవర్గంలో సిలికా, గ్రావెల్, క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలపై విచారణ చేయిస్తామన్నారు. ప్రజల సహకారంతో భూస్వాముల కబంధ హస్తాలనుండి అసైన్ మెంట్ భూములను విడిపించి అర్హులైన నిరుపేదలకు పంచిపెడుతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి 164 అసెంబ్లీ స్థానాలు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో 22 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించిన ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానన్నారు. ఈ విజయం కచ్చితంగా ప్రజా విజయమన్నారు. జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తల కృషి అమోఘమన్నారు. వైసీపీ నుండి రాజకీయ స్వార్థపరులను టీడీపీలోకి ఆహ్వానించే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, చాన్ బాషా, పట్టణ, రూరల్ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, దువ్వూరు రవీంద్ర రెడ్డి, నాజర్, జహంగీర్, అల్లీ హుస్సేన్, సద్దాం, శివ ప్రసాద్ గౌడ్, పిళ్లెళ్ల శ్రీనివాసులు, మట్టం శ్రావణి రెడ్డి, గుండాల లీలావతి, శ్రీదేవి, భారతి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

రౌడీయిజం,దాడులు చేసే సంస్కృతి టిడిపికి లేదు

- టిడిపి నాయకులు సెల్వరాజ్

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో స్థానిక వైకాపా నేతలు మీడియా సమావేశం ఏర్పాటు చేసి టిడిపి నాయకులపై చేసిన ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. వైకాపా నేతలు కొలమాసనపల్లి పంచాయితీలో దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయి అని మాట్లాడడంతో స్పందించిన కొలమాసనపల్లి పంచాయతీ ఇంచార్జ్ సెల్వరాజు దాడులు చేసే సంస్కృతి తెలుగుదేశం పార్టీది కాదన్నారు.మీడియా సమావేశంలో వైకాపా నేతలు మాట్లాడిన మాటలు పూర్తిగా అవాస్తవాలని, పంచాయతీలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని ఆయన అన్నారు. టిడిపి నాయకులను రెచ్చగొట్టేందుకు ఇలాంటి మీడియా సమావేశంలో ఏర్పాటు చేసి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. మాదిగ బండకు చెందిన హరి యొక్క జెసిబి నీ టిడిపి వాళ్లు లాక్కున్నారని చెబుతున్నారు. ఈ విషయంపై బాధితుడు హరి స్పందించి మాట్లాడుతూ.. తన జెసిబికి టిడిపి నాయకులకు ఎలాంటి సంబంధం లేదని వైకాపా నాయకులు చెప్పింది అబద్ధమని కొట్టిపారేశారు. పార్టీ పై బురదజల్లే ప్రయత్నం లో లేనిపోని అసత్య ప్రచారాలు చేసే పని లో వైకాపా నాయకులు ఉన్నట్లు భావిస్తున్నామని తెదేపా నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు (మాజీ జెడ్పీటీసీ) వెంకటరత్నం, మండల ప్రధాన కార్యదర్శి గణేష్, తెలుగు యువత నాయకులు నరేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి

దరఖాస్తులు చేసుకోండి

- ప్రిన్సిపల్ కృష్ణమూర్తి

విశాలాంధ్ర - రామకుప్పం : మండల కేంద్రమైన రామకుప్పం లోని ఆదర్శ పాఠశాల లో 7, 8, మరియు 9వ తరగతులలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి ఓ ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అడ్మిషన్లు జరిగిందని మిగిలిన సీట్లకోసం ఈనెల 10 వ తేదీ లోపల విద్యార్థినీ విద్యార్థులకు సంబంధించిన స్టడీసర్టిఫికేట్, ఆధార్ కార్డు, ఫోటో, తో పాటు విధ్యార్థుల తల్లిదండ్రుల ఆధార్ కార్డు జత చేసి దరఖాస్తును స్వయంగా పాఠశాల లో అందజేయాలని అనంతరం ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్ ప్రకారం విద్యార్థులకు అడ్మిషన్లు ఉంటాయని తెలిపారు 7 వ తరగతి విద్యార్థులకు స్టేట్ మరియు 8,9, తరగతులకు సెంట్రల్ సిలబస్ బోధించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు .

ఒక్కసారిగా నిలిచిన "మీ" సేవలు

విశాలాంధ్ర - గుడిపాల : సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ముగిసిన రెండు రోజులయినా తిరిగి సేవలను అధికారులు పునరుద్ధిన్చకపోవటం అధికారుల నిర్లక్ష్యమా? రైతులకు అందని 1బి లు అడంగల్ కాపీలు, రైతులు గత రెండు రోజులుగా మీసేవలు చుట్టూ తిరిగినా అందని సేవలు, గత 5 సంవత్సరాలులుగా మీసేవలను అందించడం లో భాగంగా ఎంతో మంది మీసేవ నిర్వాహకులు అద్దె చెల్లించలేక కరెంటు బిల్లు ఇంటనేట్ బిల్లు చెల్లించలేక కనుమరుగయ్యారు. ఉన్న మీసేవలలో ఉదయం 8 గంటలనుండి రాత్రి 9 గంటలవరకు శ్రమించి రైతులకు (ప్రజలకు) విద్యార్థులకు సేవలను అందించిన ఘనత ఒక్క మీసేవలదే. అలాంటి మీసేవను కేవలం తమ పైచాచిక ఆనందంకోసం ప్రజలను అటు విద్యార్థులను సచివాలయాల చుట్టూ లంచాలకోసం తిప్పారు ప్రజలు ఈ సార్వత్రిక ఎన్నికలలో గత ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి కూటమి ప్రభుత్వాన్ని ఆహ్వానించటం నూతన అధ్యయానికి తెరలేపారని అర్ధం. గత రెండు రోజులయినా తిరిగి సేవలను అధికారులు పునరుద్ధిన్చకపోవటం అటు ప్రజలు వ్యాసాయ రుణాలు రేణివల్ , ఇటు విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు, ఇకనైనా అధికారులు స్పందించి సేవలను పునరద్దించాలని కోరుకొంటున్నారు.

బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజయంతో

ముస్లింల సంబరాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: టీడీపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో శ్రీకాళహస్తిలో శుక్రవారం ముస్లింలు సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మను సన్మానించారు. సుధీర్ రెడ్డి విజయం సాధించడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం వారు ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, దశరథాచారి, కంఠా రమేష్, చెంచయ్య నాయుడు, మిన్నల రవి, గాది పాకుల గోపీ, వెంకటేశ్వర చౌదరి, కరీం భాయి, కాలేషా, నయీమ్,ఆరిఫ్, లైటింగ్ అబ్దుల్లా, ముని, సీఎస్ మస్తాన్, బషీర్, మీర్జా, గిరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కు పాలాభిషేకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన అంతమైనందుకు శుక్రవారం శ్రీకాళహస్తిలో టీడీపీ నేతలు నందమూరి తారక రామారావు విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వైసీపీ పాలనలో అనేక అకృత్యాలకు పాల్పడుతూ, సంక్షేమం కన్నా దోపిడీకే అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రజల జీవితాలను నరక ప్రాయం చేశారన్నారు. ఇకపై ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమాన సంఘం నాయకుడు, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి షేక్ జిలానీ, డా.యం.ఉమేష్ రావు, నెమళ్లూరు బుజ్జి, ఉస్మాన్, చాంద్ బాషా, శివ, భాస్కర్, మణి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నేతల సంబరాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత ప్రధానిగా నరేంద్రమోదీ మూడవ సారి ఎన్నిక కానుండటంతో శుక్రవారం శ్రీకాళహస్తిలో బీజేపీ నేతలు సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా వారు మిఠాయిలు పంచుకున్నారు. ఎన్డీయే కూటమి విజయానికి సహకరించిన వారందరికీ వారు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కో- కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీమోర్చా సభ్యులు ఎస్వీ రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, జిల్లా మహిళామోర్చా ప్రధానకార్యదర్శి ప్రజ్ఞ శ్రీ, పట్టణ ఉపాధ్యక్షులు లింగాబత్తిన గోపాల్, బొక్కసం కిరణ్ మణి, ప్రధానకార్యదర్శులు కోనేటి అయ్యప్ప, పుణ్యం ఢిల్లీ కుమార్, గునకల వెంకటసుబ్బయ్య, పట్టణ ఓబీసీమోర్చా అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, జీవీ అమర్నాథ్, కటికం చంద్రశేఖర్, పట్టణ యువమోర్చా అధ్యక్షులు తానికొండ్ల భరత్ కుమార్ నాయుడు, సజ్జా హరీష్, పెద్దదాసరి శివా రెడ్డి, గాధిపాకుల యతీష్, కొండమిట్ట రవి, శ్రీధర్, చోటు, సింగమాల కుమార్, ఇత్తడి మహేష్, ఇత్తడి కిరణ్, మొద్దు సురేష్, సురా బిందు కుమార్, గాలి రమేష్ నాయుడు, కోలా మురళి, పోకల నరేష్, నాని, సాయి, చంద్ర, చిన్న, పవన్, చెందు,వరుణ్, ఢిల్లీ, షేక్ అబ్దుల్లా, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు కక్ష సాధింపు చర్యలు మానుకోండి

మేము గాంధీలు కాదు....దెబ్బకు దెబ్బ కొడతాం...

వైసిపి నాయకులు చెంగారెడ్డి వార్నింగ్

విశాలాంధ్ర - పలమనేరు : వైసిపి నాయకులపై టిడిపి నాయకులు కక్ష సాధింపు చర్యలు ఆపాలని లేనిపక్షంలో దెబ్బకు దెబ్బ కొడతామని వైసిపి నాయకులు చెంగారెడ్డి వార్నింగ్ ఇచ్చారు. రూరల్ మండలం లోని కొలమాసనపల్లి గ్రామ పంచాయతీ లో జగన్ మోహన్ రెడ్డి ఫోటోలను గురువారం టిడిపి నాయకులు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ తమ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు లతో కలసి స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దాడులు చేసే విష సంస్కృతి ని టీడిపి నాయకులు ఆపాలని మేము గాంధీలు కాదని దెబ్బకు దెబ్బ కొడతామన్నారు. ఈ ఐదేళ్ల వైసిపి కాలంలో రూరల్ మండలం లో ఎక్కడా టీడిపి నాయకులపై దాడులు చేయలేదని గుర్తు చేశారు.జడ్పీటీసీ రంగనాథ్ మాట్లాడుతూ.... ఎస్ సి సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ ఉన్న కొలమాసన పల్లి లో టిడిపి కార్యకర్త లును రెచ్చగొట్టి సచివాలయాలను ధ్వంసం చేయడం సమంజసం కాదన్నారు.మొరం సర్పంచ్ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ...గెలిచిన పార్టీ లు ఓడిన పార్టీ నాయకుల ఆస్తులు ధ్వంసం చేయడం,సచివాలయం లో నేమ్ బోర్డులను పగల గొట్టడం మంచిది కాదన్నారు.సచివాలయం సిబ్బంది కి చెప్పితే సరిపోయేదని అలాకాకుండా నిరంకుశంగా దాడులు చేయడం మంచిది కాదన్నారు.5 పర్యాయాలు శాసన సభ్యులు గా పనిచేసిన అమరనాథ్ రెడ్డి ఈ సంస్కృతి నీ కొనసాగించవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మునస్వామీ,గోవిందరాజులు, తిరుమలేశు,జగన్ మోహన్ రెడ్డి,ఎంపిటిసి లు వినాయకం, విజయ్ నాయకులు రాజారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కుప్పయ్య,రాహుల్ రెడ్డి,హరీష్ రెడ్డి,వాసుదేవారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటిని ఎలా నిల్వచేయాలి

స్వచ్ఛ రూరల్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : స్వచ్ఛ రూరల్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు మాదూరు మోహన్ వారి బృందంతో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ పంచాయతీ రాజ్ హైదరాబాదు నందు నీటి వనరుల నిర్వహణ వర్షపు నీటిని ఎలా నిల్వ చేయాలి ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణ ఎలా చేయాలనే విషయాలపై నాలుగు రోజుల సదస్సు కార్యక్రమానికి అధ్యక్షులు డాక్టర్ మాదూరు మోహన్ వారి బృందం పి సంధ్య పి బాలకృష్ణ కతారి ప్రశాంత్ తదుపరివారు నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమానికి హాజరై డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రళయాలు వరదలపై వచ్చినప్పుడు ఏం చేయాలి భారతదేశంలో పలు ప్రాంతాలలో వర్షపాతం చాలా తక్కువగా ఉండటం వల్ల అక్కడ ఉన్న ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురవుతున్నారు. వాటిపై ఈ సదస్సును నిర్వహించారు ప్రోగ్రాం డైరెక్టర్ ఏకే అహ్మద్ ఖాన్ సీనియర్ కన్సల్టెంట్ అర్బన్ తదుపరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ముత్యాలమ్మ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-చిల్లకూరు: తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం పరిదిలోని చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామంలో వెలసిన శ్రీ ముత్యాలమ్మ దేవస్థానంలో అమ్మవారి హుండీ లెక్కింపు, శుక్రవారం,ఆలయ కార్యనిర్వహాణాధికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో దేవస్థానం ఛైర్మెన్ సిద్ధారెడ్డి ఇంద్రసేనారెడ్డి సమక్షంలో నిర్వహించారు. రెండు నెలల కాలానికి 30 లక్షల 17 వేల 383 రూపాయలు వచ్చింది. ఆలయ ఇన్స్పెక్టర్ శ్రీనివాసబాబు , ధర్మకర్తల మండలి సభ్యులు బల్లవోలు చినబ్బాయి చంద్రశేఖర రెడ్డి, చేవూరు శ్రీనివాసులు, వెంకటేశ్వరమ్మ , ఆలయ అర్చకులు , ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాల ఘర్షణ

20 గంటలు తర్వాత విడిన మిస్టరీ. ఎం డి సి సి బి మాజీ చైర్మన్ అరెస్ట్

విశాలాంధ్ర – పెళ్లకూరు: తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని చిల్లకూరు గ్రామం నందు గత కొన్ని నెలలగా వైయస్సార్సీపీలో రెండు వర్గాల మధ్య రాజకీయ ఆదిపత్యం కొరకు వర్గ పోరు కొనసాగుతున్న నేపథ్యంలో ఒక వర్గానికి చెందిన వారు రాకేష్ రెడ్డి తన అనుచరులతో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది, తెలుగుదేశం పార్టీ గెలుపు అనంతరం గురువారం రాత్రి బాణసంచా కాల్చుకుని సంబరాలు చేసుకుంటున్న సమయంలో వైసిపి వర్గీయులు బాణసంచా వలన చిన్న పిల్లలకు గడ్డివాములకు ఇబ్బంది అని వారిని వ్యతిరేకిస్తూ వాదనలకు దిగిన అనంతరం, ఇరువర్గాల మధ్య గొడవ తీవ్రమై నది , అనంతరం ఇరు వర్గాల వారు రాళ్ల విసురుకుని ఆయుధాలతో త లపడ డంతో రాకేష్ రెడ్డి అతని తండ్రి విజయ్ సేన రెడ్డికి తీవ్ర గాయాలైనవి, స్థానిక ల సమాచారంతో స్థానిక పోలీస్ వారు అక్కడకు చేరుకొని 108 సహాయంతో నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అనంతరం నెల్లూరుకు తరలించినట్లు సమాచారం, దాడికి గురైన వారు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ఎం డి సి సి బి మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తన అనుచరులు ఆల చంద్ర, శ్రీనివాసులు, మనీ నాగార్జున,. చెంచయ్య , వంశీకృష్ణ, మురళి, పుట్టయ్య, సునీల్, పదిమందిపై 307 కేసు నమోదు చేసినట్లు, రాకేష్ రెడ్డి,శ్రీనివాసులురెడ్డి, రూరల్ సీఐజగన్మోహన్ రావు, అర్బన్ సీఐ శ్రీనివాసులు రెడ్డి , నియోజకవర్గ కలసి అల్లర్లు అదుపు చేసి శాంతి పద్ధతులను నెలకొల్పినట్లు తెలియజేశారు,.రిమాండ్కు ముందు ఎన్ డి సి సి బి మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి పత్రికా విలేకరులకు వివరణ ఇస్తూ కక్షపూరిత చర్యతో కావాలని తనను ఈ గొడవలో ముద్దాయిని చేశారని నాకు ఎలాంటి ప్రమేయం లేదని పోలీసులపై ఆయన ఆరోపణ తెలియజేశారు.

టిడిపి అధ్యక్షుడికి ప్రధాన కార్యదర్శిలకు సన్మానం

విశాలాంధ్ర – గంగాధర నెల్లూరు : జిల్లా టిడిపి అధ్యక్షుడు సి ఆర్ రాజన్నన్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ సన్మానం చేశారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లాలో ఎన్డీఏ కూటమి ఎంపీ ఎమ్మెల్యేలు భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా యాదవ సాధికార సమితి శ్రీధర్ యాదవ్ పలువురు టిడిపి నాయకులతో కలిసి జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్, ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ సాల్వలతో, పూలమాలవేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర నెల్లూరు టిడిపి నాయకులు వెంకటేష్ యాదవ్, వరదరాజుల యాదవ్, తుకారం రెడ్డి రవి యాదవ్ దేవరాజుల నాయుడు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వేసవి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర – గంగాధర నెల్లూరు: గంగాధర్ నెల్లూరు మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి గజేంద్ర బాబు ఆధ్వర్యంలో గత నెల నుండి గ్రంథాలయ పాఠకులకు, విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులు శుక్రవారం ఘనంగా ముగి సాయి. ఈ సందర్భంగా గజేంద్ర బాబు మాట్లాడుతూ స్పోకెన్ ఇంగ్లీష్ అబాకస్ డ్రామా డ్యాన్స్ డ్రాయింగ్, పేపర్ క్రాఫ్ట్ తదితర కార్యక్రమాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చామని, ముగింపు చివరి రోజున విద్యార్థులందరికీ సర్టిఫికెట్ బహుమతులు అందజేశామని తెలిపారు. ఈ సంవత్సరం వేసిన వేసవి శిక్షణ శిబిరంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారని గ్రంథాలయ అధికారి గజేంద్రబాబు తెలిపారు.

అరణి శ్రీనివాసులుకు మంత్రివర్గంలో చోటు ఇవ్వాలి

- బలిజసేన, కడప అన్నమయ్య జిల్లా డిమాండ్

విశాలాంధ్ర- తిరుపతి : కడప జిల్లా కడప నగరం ప్రెస్ క్లబ్ నందు బలిజసేన రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆదేశాలమేరకు పాత్రికేయులతో ప్రెస్ మీట్ ఏర్పాటు ఏమనగా రాష్ట్ర కొత్త మంత్రి వర్గం లో అత్యంత వెనుకబడిన రాయలసీమ 8 జిల్లా ల నుండి ఎక్కువ మందికి మంత్రి వర్గం లో చోటు కల్పించాలని బలిజసేన అభ్యర్థన ఉమ్మడి కడప జిల్లా బలిజసేన విజ్ఞప్తి ఏమనగా యెన్నో ఆశలతో గతంలో యెన్నడూ లేని విధంగా ప్రభుత్వాన్ని దించి అభివృద్ధి కోరి రాయలసీమ లో మెజారిటీ కూటమి అభ్యర్థుల ను గెలిపించు కోవడం జరిగింది. రాయలసీమ లో అత్యంత సమస్యాత్మక నియోజకవర్గమైన తిరుపతి ని ప్రకటించింది. యెన్నో అరాచకంలను ఎదుర్కొని గత రికార్డు లను బద్దలు కొట్టి రాయలసీమ లోనే అత్యంత భారీ మెజార్టీతో అరణి శ్రీనివాసులు గారు గెలుపొందారు. తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు గారు తన సంస్థ లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అన్ని వర్గాల పేద ప్రజలకు ఉద్యోగావకాశాలు కల్పించి అందరివాడుగా , సీనియర్ నాయకుడు, సౌమ్యుడు గా పేరు తెచ్చుకున్నరు . తిరుపతి అభ్యర్థి గా ప్రకటించిన తక్కువ కాలంలో నే అన్ని వర్గాల మన్ననలు పొంది భారీ మెజార్టీతో నెగ్గారు .రాయలసీమ జిల్లా లకు ముఖ్య కేంద్రం, ప్రపంచ పుణ్యక్షేత్రం తిరుపతి లో అనేక మంది లు నివాసం కలిగి, దేశ, విదేశాల్ల నుండి నిత్యం ప్రముఖుల రాకతో సమస్య వల్ల తిరుపతి కు మంత్రి వర్గంలో చోటు అవసరం. గత పాలనలో తిరుపతి చుట్టుపక్కల అత్యంత విలువైన ప్రభుత్వ ఆస్తుల దోపిడీ వెలికి తీయాలన్నా , లో జరిగిన అన్యాయాలను వెలికి తీయాలన్న ,అరాచక శక్తుల అటకట్టించాలన్న , భవిష్యత్తులో కూటమి కి మంచి అండదండలు కలిగి ఉండాలన్నా, అంగబలం, అర్ధబలం కలిగి రాయలసీమ లోనే మంచి సీనియర్ నాయకుడు గా గుర్తింపు పొంది, అనుభవజ్ఞుడు గా, ప్రముఖ పారిశ్రామిక వేత్త గా గుర్తింపు పొందిన అరణి శ్రీనివాసులు గారికి చోటు కలిస్తే పరిశ్రమల ఏర్పాటుకు, అభివృద్ధి కి అవకాశం ఉంటుంది. కనుక మా బలిజల ఆణిముత్యం అరణి శ్రీనివాసులు కు మంత్రి పోస్ట్ ఇవ్వాలని రాష్ట్ర బలిజసేన తరపున అభ్యర్థిస్తున్నాము.ఈ కార్యక్రమంలో బలిజసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు మస్తాన్ రాయల్, కడప జిల్లా అధ్యక్షులు మురళి కృష్ణ, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నరసింహ, రాష్ట్ర కార్యదర్శి రెడ్డిరాణి, అబ్బిగారి గోపాల్ తదితర సభ్యులు పాల్గొన్నారు

జీఓ నెం. 177ను రద్దు చేయాలి

యూటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు

విశాలాంధ్ర – గూడూరు : జీఓ నెం. 177ను రద్దు చేయాలని యూటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు నూతన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గూడూరు పట్టణం పెన్షనర్ భవనంలో యూటిఎఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఓ నెంబర్ 177 రద్దు చేయాలన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల వ్యవస్థను కొనసాగించాలన్నారు. పాఠశాలల విలీనాన్ని రద్దుచేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి నవకోటి మాట్లాడుతూఉద్యోగ, ఉపాధ్యాయుల అపరిష్కృతంగా ఉన్న ఆర్థిక బిల్లులు వెంటనే చెల్లింపు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు చదవ గలిగిన బోధనామాధ్యం నచ్చిన విధంగా ఎంచుకునే సౌలభ్యం కల్పించాలన్నారు. నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాలరెడ్డి మాట్లాడుతూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయుల పెండింగ్ మెడికల్ బిల్లులు, ఉపాధ్యాయ సంక్షేమంపై కూడా కాస్త దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు సుధీర్, వాసుదేవరావు, నాగేశ్వరరావు, రవి, మురళీ సింగ్, ప్రాణేష్, వరప్రసాద్, మురళీ మోహన్, విజయ మోహన్, గురునాథం, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

విష్ణు నివాసం వరసిద్ధి వినాయక యూనియన్

కుటుంబ సభ్యుడిని కోల్పోవడం బాధాకరం

విశాలాంధ్ర- తిరుపతి : యూనియన్ గౌరవాధ్యక్షుడు మరియు తెలుగుదేశం లీడర్ బీజీ కృష్ణ యాదవ్ ...విష్ణు నివాసం దగ్గర బ్రతుకుతెరువు కోసం జీబులు సుమోలు నడుపుకుంటున్న ఎంతోమంది శ్రీ వర సిద్ధ వినాయక యూనియన్ ఏర్పాటు చేసుకొని దానికి అధ్యక్షులుగా రమేష్ యాదవ్ ని గౌరవాధ్యక్షులుగా బీజే కృష్ణ యాదవ్ మరియు ఆనందబాబు లని ఎన్నుకొని జీవనం సాగిస్తున్నారు ఆరోగ్యం సరిలేక సదరు యూనియన్ లో సభ్యుడైన ఒక జీపు డ్రైవర్ అకాల మృతి కి గురి అవ్వగా వారి కుటుంబ సభ్యులకు అధ్యక్షులు మరియు గౌరవ అధ్యక్షులు కలిసి సుమారు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు ఒకరైన బిజీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకుంటూ తమ వాహనాలను నడపాలని యాత్రికులు గౌరవించాలని మన యూనియన్ గౌరవప్రదంగా నడవాలని ఇలాంటి సంఘటనలు చాలా బాధాకరమని ఇలా జరిగినప్పుడు కుటుంబ సభ్యులు వీధిన పడతారని ప్రతి ఒక్కరూ గుర్తించి ఆరోగ్యం కాపాడుకుని బాధ్యతగా వ్యవహరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బీజి కృష్ణ యాదవ్ టౌన్ బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షుడు ఆనంద్ బాబు యాదవ్ యూనియన్ అధ్యక్షుడు రమేష్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ ముని కృష్ణ రెడ్డి,ట్రెజరర్ ప్రకాష్ బాబు,మరియు యూనియన్ సభ్యులు జూపల్లి శివ,రామ్ మోహన్ రెడ్డి,చిన్న, గున్నమొదలగు వారు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం : డీఈ

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణంలో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ కో డీఈ ఎల్. ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గూడూరు టౌన్ –2, 33/11కేవీ నెల్లాస్ట్ సబ్ స్టేషన్, గాంధీనగర్ సబ్ స్టేషన్ లలో మరమత్తులు, 11కేవీ ట్రీ కటింగ్ తో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు. అత్యవసర సర్వీసులు ఉన్న వారు తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు.

కసుమూరు దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ 135 కూటమి కలుపుకొని 164 సీట్ల ఘన విజయం. కందుకూరులో ఇంటూరి నాగేశ్వరరావు 18558. భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా లిషేక్ రఫీలి లిరాష్ట్ర అధికార ప్రతినిధిలి ముస్లిం మైనార్టీ సెల్. నాయకులు షేక్ రఫీ కసుమూరు దర్గాకు కుటుంబ సమేతంగా వెళ్లి మొక్కు తీర్చుకోవడం జరిగింది జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడటం. మరలలి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావు ఘనవిజయ సాధించిన సందర్భంగా నెల్లూరు జిల్లాలోని కసుమూరులోని .హజరత్ కరీముల్లా షా ఖాదరి కాలేషా వలిలి దర్గా కు రఫీ కుటుంబ సమేతంగా వెళ్లి మొక్కు తీర్చుకోవడం జరిగింది. రాబోవు రోజుల్లో రాష్ట్ర ప్రజలు నారా చంద్రబాబునాయుడు పాలనలో సుఖశాంతులతో ఉండాలని పేద బడుగు బలహీన వర్గాలకు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన అన్ని పథకాలు అమలు అవ్వాలని. నారా చంద్రబాబు నాయుడు మీద పూర్తి నమ్మకంతో ప్రతి చోట భారీ మెజార్టీతో శాసనసభ్యులు గెలిచారు.. మంచికి తోడుగా ఎప్పుడూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఉంటారని ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ ధన్యవాదాలు

టిడిపి నాయకులకు సన్మానం

విశాలాంధ్ర- రాపూరు: తెలుగు దేశం పార్టీ విజయ దుందుభి మోగించడం వేంకటగిరి నియేజకవర్గ టిడిపి ఎం ఎల్ఏ గా కురుగొండ్ల రామకృష్ణ విజయానందము లో ,రాపూరుమండల కార్యాలయంలో మండల తెలుగు దేశంపార్టీ ప్రముఖులు, ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచల కోన దెవస్థాన పాలకవర్గ మాజీ చెర్మన్ చెన్ను తిరు పాల్ రెడ్డి నేతృత్వంలో చెన్ను అశోక్ రెడ్డి,మండల ఎంపిపి కుమ్మరిగుంట ప్రసన్న అద్వార్యం లో ఎంఎల్ఏ గా కురు గొండ్ల రామ కృష్ణా విజయేత్స వ సందర్భంగా ముఖ్య అతిధి గా జిల్లాపరిషత్ వైస్ చెర్మన్ చిగురుపాటి ప్రసన్న, మండ ల నాయకులు నల్లవడ్ల వేంటరమ ణా రెడ్డి, ఎఎం సి మాజీ వైస్ చైర్మన్ గంగి శెట్టి వేంకటేశ్వర్లు మూరం రెడ్డి మధుసూధరెడ్డి, కొండ్లపాడి రాఘవరెడ్డి, స్వీట్ చాన్ బాషా, నాయకు లు ,ఎంపిటిసి లు, సర్పంచ్ లు, కార్యకర్తలతో అభిమా నులతో కలసి రాపూరు మండల అభివృద్ధి ధ్యేయంగా మండల ప్రజల హృద యాల్లో నిలిచుండిపోయిన మండల ఎంపిపి గా ప్రజల కు అండ గా వుంటు అర్ధాంతరంగా ప్రజలను వీడి పోయిన దివంగత నేత చెన్ను బాలకృష్ణారెడ్డి చిత్రపటా నికి పూల మాలలు వెసి నివాళులు అర్పించా రు. ఈ సందర్భంగా చెన్ను తిరు పాల్ రెడ్డి మాట్లాడుతు తెలుగు దేశం పార్టీ కురుగొండ్ల గెలుపు కు సహకరించిన నాయకులకు, కార్యక ర్తలకు,ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపు దివంగత నేత చెన్ను బాలకృష్ణ రెడ్డి కి అంకితం మని చెన్ను తెలియజెసారు.మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు విజయెత్స వానికి చెన్నైకు తిరుపాల్ రెడ్డిని, అశోక్ రెడ్డిని, జిల్లాపరిషత్ వైస్ చై ర్మన్ చిగురు పాటి ప్రసన్న ను, ఎం పిపి కుమ్మరి గుంట ప్రసన్నకు శాలు వాలతో పుష్పగుచ్చాలు అందజెసా రు.

మండల కార్యాలయంలో టిడిపి విజయెత్సోవంలో

విశాలాంధ్ర-రాపూరు: తెలుగు దేశం విజయెత్సవాలలో రాపూరు మండ ల కార్యాలయానికి వచ్చిన మండల టిడిపి ప్రముఖులు ప్రముఖ పుణ్యక్షే త్రమైన పెంచల కోన దెవస్థాన పాల కవర్గ మాజీ చెర్మన్ చెన్ను తిరు పాల్ రెడ్డిని, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చిగురుపాటి ప్రసన్నను,ఎం పి పి కుమ్మరి గుంట ప్రసన్న ను వెలుగు ఎం పిఎం మాధవి,,సి సి వై డి పి శ్యామల,ఎం ఎస్ ఓ బి లు పెంచల మ్మ,శ్యామల,సిబ్బందితో మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాలతో పుష్ప గుచ్చములు అందజె సారు.

నాదెండ్ల మనోహర్‌ను కలసిన కిషోర్

విశాలాంధ్ర-నెల్లూరు: తెనాలి ఎమ్మెల్యే గా గెలిచిన జనసేన పార్టీ పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని తెనాలి లో కలసి శుభాకాంక్షలు తెలిపిన జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకులకిషోర్ విజయలక్ష్మి దంపతులు రానున్న ప్రజా ప్రభుత్వ మంత్రివర్గ విస్తరణలోమంచి స్థానం దక్కాలని కోరుకుంటున్నామన్నారు.

దీపం గ్యాస్ లబ్ధిదారుల తిప్పలు -పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర ఉదయగిరి: స్థానిక నియోజకవర్గ కేంద్రం లోదీపం పథకం లో భాగంగా ప్రభుత్వం సరఫరా చేస్తున్న గ్యాస్ ఏజన్సీ ఎత్తి వేయటం తో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న దీపం పథకం ఏజెన్సీ ద్వారా పరిసర మండలాలకు గ్యాస్ బండలు సరఫరా చేసేవారు గ్యాస్ బండలు నిలువ చేసేందుకు గోడోన్ ఉంది.ఇంత వ్యవస్థ ఉన్నప్పటికీ గ్యాస్ ఏజెన్సీ ఎందుకు తరలించారు అనేది ఎవరికీ అర్థం కాకుండా ఉంది.అత్యవసరమైన చుట్టుపక్కల గ్రామాలకు చెందిన దీపం లబ్ధిదారులు ఉదయగిరి కి వచ్చి స్టాక్ పాయింట్ నుంచి బండను తీసుకొని వెళ్లేవారు. కానీ ఏజెన్సీ ఇక్కడ నుంచి తరలించటంతో దీపం గ్యాస్ లబ్ధిదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక కుటుంబానికి దీపం గ్యాస్ పథకం కింద మంజూరు అయితే ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం వర్తించదు. పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు దీపం పథకంలో ఉంటారు కాబట్టి వీరికి డబ్బు పెట్టి ప్రైవేట్ గ్యాస్ ని కొనుగోలు చేసే శక్తి లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఉదయగిరి నియోజకవర్గంలోని దీపం లబ్ధిదారులు మళ్లీ కట్టెల పొయ్యినే ఆశ్రయించవలసి వస్తుందని చెప్పక తప్పడం లేదు. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి తీసివేసిన గ్యాస్ ఏజెన్సీ ని తిరిగి పునరుద్ధరించాలని దీపం లబ్ధిదారులు కోరుతున్నారు.

అతిసార వ్యాధి నివారణ చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : జిల్లా వ్యాప్తంగా అతిసారవ్యాధి తాండవిస్తుందని, నివారణ చర్యలను అధికారులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ కోరారు. నగరంలోని రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాలలో శుక్రవారం ఆయన పర్యటించి, అతిసార వ్యాధి సోకిన వార్డులో రోగులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుషిత నీరు తాగడం కారణంగా విరోచనాలు, వాంతులతో రోగులు పలు వైద్యశాలలలో చికిత్స పొందుతున్నారన్నారు. నెల్లూరు నగరం, నెల్లూరు రూరల్, ముత్తుకూరు, సూళ్లూరుపేట, గూడూరు, జిల్లాలోని అనేక గ్రామాల ప్రజలు అతిసార వ్యాధి బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ముత్తుకూరులోని ధర్మల్ పవర్ ప్రాజెక్ట్ సమీప గ్రామాలలో అతి సారవ్యాధి విజృంభిస్తుందని తెలిపారు. అధికారులు ఈ అతిసారవ్యాధి నివారణ చర్యలలో భాగంగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నప్పటికీ వ్యాధి తగ్గుముఖం పట్టడంలేదని తెలిపారు. ఇప్పటికే నగరంలోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాల (పెద్ద హాస్పిటల్), జై భారత్ హాస్పిటల్, అపోలో, నారాయణ తదితర వైద్యశాలలో అతిసార వ్యాధిగ్రస్తులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. పెద్ద హాస్పిటల్లో కావలి రవణమ్మ అనే మహిళ వ్యాధి బారిన పడి మరణించిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా అతిసార వ్యాధి విజృంభించిందని, ప్రజలు భయానక ఆందోళన చెందుతున్నారన్నారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేస్తున్న త్రాగునీరు కలుషితం కాకుండా, పారిశుధ్యం లోపించకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. పలు ప్రాంతాలలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులను పెంచాలని కోరారు. తక్షణమే ప్రభుత్వ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోగుల శ్రీనివాసులు, జన్కో నాయకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని కలసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్ఈఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు చరిత్రలో అత్యధిక మెజారిటీతో గెలిచిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ని కలసీ శు భాకాంక్షలు తెలియజేసిన మా దిగ ఉద్యోగులు , మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు కూటమి గెలుపులో తనదైన పాత్ర పోషించిన ఎం ఈ ఎఫ్ నాయకులు, ఈరోజు స్థానిక శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు ని కలవడం జరిగింది. నియోజకవర్గంలో తనదైన శైలిని ప్రదర్శిస్తూ ప్రతి ఒక్కరికి మేలు జరిగే విధంగా తమరి నాయకత్వం ముందుకు పోవాలని ఎమ్ ఈ ఎఫ్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్ ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు,జిల్లా అధ్యక్షులు కత్తి ఐజక్, నియోజకవర్గ అధ్యక్షులు జడ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు ఉచ్చులూరి నిరంజన్, మున్నంగి రమేష్, పరిశిపోగు జాన్ విలియం,చదలవాడ కోటేశ్వరరావు, చదల వాడ నాగభూషణం ,చదలవాడ శ్యాంప్రసాద్, ఎండ్లూరి పోతులూరి,కుమ్మరి కుంట పాల్ జాన్సన్, ఒంగోలు జాకబ్ డేవిడ్, మంచాల శ్రీనివాసరావు, శ్రీ గౌడపేరు విజయకుమార్, చెరుకూరు వేణు, ఎండ్లూరి డానియల్, కొక్కిలిగడ్డ ప్రభాకర్ రావు, బిరుదుల రవికుమార్, శ్రీ కొడవటికంటి నవీన్ కుమార్,శ్రీ ఆలూరి హనక్, పిడతల నరసింహారావు, మొదలగు వారు పాల్గొన్నారు.

డేంజర్ వాటర్..
తాగారో అంతే

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంత సాగరం మండల కేంద్రంలో కలుషిత నీరు త్రాగడంవల్ల ప్రజలు అనారోగ్య బారినపడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గత వారం రోజుల నుండి స్థానిక అనంతసాగరం గ్రామంలోనీ గుంత బజార్ వీధిలో అతిపురాతన బట్టేపాడు మంచినీటిబావిలోని నీటిని తాగడంతో అస్వస్థత గురవ్వడమే కాకుండా, వాంతులు,విరోచనాలతో శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి అధిక సంఖ్యలో పేషెంట్లు రావడంతోటి పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి వారిని పరీక్షంచి, వారు వినియోగించే నీటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పి.హెచ్.సి వైద్యులు బావినీటిని సేకరించి, పరీక్షించారు. బావి పక్కనే ప్రవహిస్తున్న కలుషిత కాలువలోని నీరు బావిలోకి చేరడంతో బావి నీటిలో అత్యధిక మోతాదులో కలుషిత వ్యర్ధాలు ఉన్నట్లు తేలడంతో ప్రజలను అప్రమత్తం చేసేదిశగా స్వయంగా డాక్టర్ రంగంలోకి దిగి బావిని పరిశీలించి చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా బావిలోనీ నీటిని క్లోరినేషన్ చేసి బావినీటిని కొద్దిరోజులపాటు వాడకపోవడం మంచిదని ప్రజలకు సూచించారు. ఇలాగే ఈ కలుషిత నీటిని వినియోగిస్తే డయేరియా బారిన పడే అవకాశం ఉందని రాబోయే రోజుల్లో వర్షాలు అధికంగా పడితే ఈ కలుషితం మరింత పెరిగే అవకాశం ఉండడంతో ప్రజలందరూ బావినీటి వినియోగాన్ని తగ్గించాలని వైద్యులు సూచించారు. ఈ నీటిని వినియోగించాలంటే క్లోరినేషన్ చేసిన తర్వాత నీటిని మరగబెట్టి చల్లార్చిన తర్వాత మాత్రమే వినియోగించాలని వైద్యులు తెలిపారు . అలాగే ప్రతి వారం బావిని క్లోరినేషన్ చేయవలసిందిగా పంచాయతీ వారికి వైద్యులు సూచించారు.నీరు స్వచ్ఛంగా ఉంటేనే ప్రజలకు ఆరోగ్యం,ఆనందం అని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు ప్రసాద్ ,అబ్దుల్ ఖాదర్, ఎమ్మెల్ హెచ్ పి ముషాల్, ఏఎన్ఎం ఖాజమ్మ, పంచాయతీ కార్యదర్శి మోహన్ కిషోర్, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రీతి ,ఆశలు కమలమ్మ ,సాబీర పాల్గొన్నారు.

రక్తదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్ధాణిక జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్షుమ్మ అనే పేషంట్‌కు రక్తం కావాలని తనను సంప్రదించగా తాను సుబ్బరాయుడు(సుబ్బు) అనే వ్యక్తితో రక్తదానం చేయించినట్లు ఫ్రెండ్స్ బ్లడ్ డోనార్స్ ఫౌండేషన్ ఫౌండర్ ఎస్.మహమ్మద్ ఉమర్ పేర్కొన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా సుబ్బరాయుడు(సుబ్బు) 32వ సారి రక్తదానం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా తాను ఫోన్ చేసిన వెంటనే సకాలంలో స్పందించిన రక్తదాత సుబ్బుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి యువత సహకారంతో రక్తదానం చేయడమే తన లక్ష్యం అన్నారు. రక్తదాతలు ఇచ్చే రక్తం ఎంతో మంది ప్రాణాలు కాపాడుతుందని, రక్తదానం చేయడం వల్ల ఆరోగ్య మెరుగ్గా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఆయన కోరారు.

సందట్లో సడేమియా' గా

కొండ బిట్రగుంటలో గ్రావెల్ తవ్వకాలు

విశాలాంధ్ర-బిట్రగుంట: గత రెండు మూడు నెలలుగా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఎన్నికల హడావిడిలో ఉండగా ఎన్నికల ఫలితాలు వచ్చి నాయకులు పదవీ స్వీకారం కూడా చేయకముందే సందట్లో సడే మియా గా తాళ్లూరు కు చెందిన కొందరు వ్యక్తులు కొండ బిట్రగుంట ప్రాంతంలో గ్రావెల్ తవ్వకాలు మొదలుపెట్టారు గ్రామస్తుల నుండి సమాచారం అందుకున్న బిట్రగుంట పోలీసులు మూడు ట్రాక్టర్లను అదుపులోనికి తీసుకున్నారు అయితే పట్టుబడ్డ ట్రాక్టర్లను వదిలి వేయమని రాజకీయ పైరవీలు వస్తున్నట్లుగా సమాచారం.

లింగపాలెం గ్రామంలో ఇంటూరి విజయోత్స ర్యాలీ

విశాలాంధ్ర. వలేటివారి పాలెం: వలేటివారిపాలెం మండలం లింగపాలెం గ్రామంలో ఇంటూరి నాగేశ్వరరావు విజయోత్సవ కార్యక్రమం భారీగా తరలివచ్చి, ఇంటూరు నాగేశ్వరరావుకి స్వాగతం పలికిన గ్రామస్తులు రెండు దశాబ్దాల కల నెరవేరిందంటూ ఆనందంతో టిడిపి నాయకులు, మురిసిపోయారు. విజయానికి గుర్తుగా కేక్ కట్ చేసిన నాగేశ్వరరావు తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు గొర్రెపాటి మాధవ, శ్రీను వడ్లమూడి శ్రీను పరిటాల భాస్కర్ కాకుమాని హర్ష కొంకా రమేష్ అంక భూపాలపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు చెంచు .శ్రీనివాసులు బిక్కుమంతల .మాల్యాద్రి పంది .లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వైకాపానాయకులు రాజకీయసన్యాసానికి సిద్ధమేనా?

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని ఏ గ్రామపంచాయతీ లోనైనా ఏ ఒక్క పోలింగ్ బూతులోనైనా ఒక్క ఓటు తెలుగుదేశం పార్టీ ఆధిక్యం సంపాదిస్తే మండలంలోని వైకాపా నాయకు లందరూ రాజకీయ సన్యాసం పుచ్చుకోవడానికి సిద్ధం అని తొడలు కొట్టిన మండల వైకాపా కన్వీనర్ మద్ది బోయిన వీర రఘు ఇప్పుడు సన్యాసం పుచ్చుకోవడానికి సిద్ధమేనా? అని మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ప్రశ్నించాడు 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం మొట్టమొదటిసారిగా శుక్రవారం తమ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయా గ్రామపంచాయితీలలోని తెలుగుదేశం నాయకులతో కలిసి ఆయన మీడియాతోమాట్లాడారు. అధికారంలోఉన్న ఐదు సంవత్సరాలు నోటికి అడ్డు అదుపు లేకుండా స్థాయినికూడా మరచి తమపార్టీ అధినేతలను కించపరిచేలా మాట్లాడిన వారందరినోళ్లకు ప్రజలు ఓటుతో తాళం వేశారన్నారు వ్యవస్థలో రాజకీయాలు, పదవులు ,శాశ్వతం కాదని ఎవరైనాతారతమ్యాలు ఎరిగిప్రవర్తించాలని హితవు పలికారు ఆయనఇచ్చిన మాటకు కట్టుబడి సన్యాసం పు చ్చుకోవడానికి సిద్ధపడితే అన్ని ఖర్చులు తామేభరించి నదీ స్నానాలు కాషాయవస్త్రాలు ఏర్పాటుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి లేళ్ళపల్లి సుధీర్ బాబు తెలుగుదేశం నాయకులు కోడూరు వెంకటేశ్వర్లురెడ్డి కాంద్రరఘురామా నాయుడు రాయివిజయ్ కుమార్ ఎన్నాబత్తిన వెంకటేశ్వర్లు ఎల్ మాధవరావు అన్నంగి ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటూరిని కలిసిన ఎస్సై బాలు

విశాలాంధ్ర- ఓలేటివారి పాలెం: కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరు. నాగేశ్వరరావు గారిసొంత గ్రామమైన ఓలేటివారి పాలెం మండలం బడేవారిపాలెం గ్రామంలో ఆయన నివాసంలో వలేటివారి పాలెం సబ్ ఇన్స్పెక్టర్ బాలు మహేంద్ర నాయక్ పుష్పగుచ్చ మిచ్చి మర్యాదపూర్వక కలిశారు.

ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు ఘనస్వాగతం

విశాలాంధ్ర-గుడ్లూరు: కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విజయం పట్ల తెలుగుదేశం పార్టీ శ్రేణులు జోష్లో ఉన్నాయి.ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గుడ్లూరు మండలం కొత్తపేట గ్రామానికి మొదటిసారిగా విచ్చేసిన నాగేశ్వరరావు కు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఏకతాటిపై నిలిచి పార్టీకి విజయాన్ని అందించారని, గతంలో కంటే భిన్నంగా గుడ్లూరు మండలం పార్టీకి అండగా నిలిచిందని నాగేశ్వరరావు సంతోషం వ్యక్తం చేశారు.ఇదే సమయంలో అక్కడికి విచ్చేసిన కావలి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మాలెపాటి సుబ్బానాయుడు ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సత్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాజుల కొండయ్య, పార్టీ నాయకులు సింగమనేని పద్మ, గంగయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాటిపర్తి రామకృష్ణయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-ఉదయగిరి: రైతులకు 50శాతం సబ్సిడీతో పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు స్థానిక సహాయక వ్యవసాయ సంచాలకులు పి. చెన్నారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలోని సీతారాంపురం, ఉదయగిరి, మర్రిపాడు, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల్లో ఆర్బికే కేంద్రాల్లో పచ్చి రొట్ట విత్తనాలు, జీలుగులు, జనుములు, పిల్లి పెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అవసరమైన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు.

సోమిరెడ్డిని కలిసిన మండల అధ్యక్షులు

విశాలాంధ్ర- రాపూరు: సర్వేపల్లి ఎంఎల్ఏ చంద్ర మోహన్ రెడ్డి ని రాపూరు మండల తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షు లు దందొలు వేంకటేశ్వర్ రెడ్డి కుటుం బ సభ్యులు,రాపూరు స్థానికు లతో కలిసి మంత్రి పై విజయ దుందిభి సాదించిన చంద్రమోహన్ రెడ్డిని అయన నివాసంలో కలిసి శాలువాతో పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేసారు.

ప్రభుత్వ పాఠశాలలు మిన్న

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని దాసరిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పఠాన్ సాబీరా బేగం పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి శుక్రవారం దాసరపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఒకటవ తరగతి ఐదవ తరగతి చేరబోవు విద్యార్థులను మా పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులతో విలువలతో కూడిన కూడిన నాణ్యమైన విద్యను అందిస్తాం అన్నారు. ప్రైవేటు పాఠశాలలోని విద్యా బోధన కన్నా ప్రభుత్వ పాఠశాలలో మిన్నగా ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తారన్నారు. ఇంటింటికి వెళ్లి నూతన అడ్మిషన్స్ చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పేరెంట్స్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి రికార్డ్ సురేష్‌దే

విశాలాంధ్ర-కలిగిరి : ఉదయగిరి నియోజకవర్గం నుంచి అదుభతమైన విజయం సాధించిన కాకర్ల సురేష్ ను గురువారం పూలమాలతో ఘనంగా సన్మనించిన ఖాదర్ పాలెం మహిళలు ఈ సందర్భంగా ఖాదర్ పాలెం మహిళాలు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం లో అద్భుత విజయం సాధించారాని, వైసీపీ కంచుకోటను బద్దలు కొట్టినందుకు మునుపేనుడు లేని మెజారిటీ సాదించినదుకు అభినందనలు తెలియజేశారు. ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించి సేవకుడిగా నిలిచి, ఉదయగిరి నియోజకవర్గం ను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. కాకర్ల ట్రస్ట్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్ కి సంబంధించి ఫ్రీగా ట్రైనింగ్ ఇచ్చి కుట్టు మిషన్లు కూడా ఫ్రీగా అందించడం జరిగింది. మండలం లోని క్రాకుటూరు గ్రామపంచాయతీ ఖాదరపాలెం నుంచి మహిళలు , బడుగు మాధవి, బడుగు భవాని,తాళ్ల సుగుణమ్మ, పరుచూరి జయమ్మ, కొమర వెంగమ్మ, పరుచూరి భారతి మరియు గ్రామం నుంచి భారీ ఎత్తున మహిళలు తరలి వచ్చి కాకర్ల సురేష్‌కు శు భాకాంక్షలు తెలియజేశారు.

తిరుమలకు పాదయాత్రగా టిడిపి యువ నాయకులు

విశాలాంధ్ర - మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు అంబేద్కర్ నగర్ నుండి తిరుమల కు కాలినడకన టిడిపి యువకులు శు క్రవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సీనియర్ టిడిపి నాయకులు రాయపాటి కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి సర్వేపల్లిలో సోమిరెడ్డి ఘనవిజయం సాధించడంతో టిడిపి యువ నాయకులు మొక్కులుతీర్చుకొనేందుకు భాగంగా తిరుమలకు బయలుదేరి వెళ్తున్నారని రాబోయే రోజుల్లో సోమిరెడ్డి తిరుమలేషిని దయవల్ల మంత్రిగా చూడాలని పేర్కొన్నారు. అదేవిధంగా పాదయాత్రగా వెళుతున్న యువకులకు ఆ స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. రాక్షస పాలనకు అంతమందించిన రాష్ట్ర ప్రజలకు నెల్లూరు జిల్లా ప్రజానీకానికి మనుబోలు మండ ల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఇకపై సుభిక్ష పాలన అందజేయడం జరుగుతుందని తెలిపారు. రాక్షస పాలన నుండి విముక్తి కలిగించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

డి రామానాయుడు జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నెల్లూరు డివిజన్ కోఆర్డినేటర్ కళాంజలి అనంత్ ఆధ్వర్యంలో నిర్మాత డాక్టర్ డి. రామా నాయుడు జయంతి వేడుక ,సితార ఎంటర్టైన్మెంట్ ఆఫీసు నందు జరిగింది. ప్రొడ్యూసర్ మల్లికార్జున్, డైరెక్టర్ జయకుమార్, నటులు దువ్వూరు బెనర్జీ, శివకుమార్, స్వామి పాల్గొని నివాళులు అర్పించారు. సందర్భంగా కళాంజలి అనంత్ మాట్లాడుతూ రామానాయుడు నిర్మాతగా ఎన్నో సందేశాత్మకమైనటువంటి చిత్రాలను అందించడమే గాక జాతీయస్థాయిలో ఎన్నోపురస్కారాలు అందుకున్నటు వంటి మహనీయులని అటువంటి రామానాయుడుని ఈతరంవారు ఆదర్శంగా తీసుకొనిముందుకు సాగాలని అలా సాగినరోజే రామానాయుడుకు నిజమైన నివాళిఅన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన

బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ ను శుక్రవారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను కలంకారీ వస్త్రంతో సన్మానించడంతో పాటు శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంగళగిరి శాసనసభ్యులుగా అత్యధిక మెజార్టీతో గెలిచినందుకు నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలియచేశారు. ఇక శ్రీకాళహస్తి రాజకీయ పరిస్థితులు గురించి ఆయనకు వివరించారు.

వకుళమాత అమ్మవారికి మొక్కులు చెల్లింపు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించడంతో తిరుపతి రూరల్ మండలం పాతకాల్వ టీడీపీ నాయకులు వకుళమాత ఆలయం ఎదుట 105 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.శుక్రవారం టీడీపీ నాయకులు శివానంద రెడ్డి ఆధ్వర్యంలో 105 కొబ్బరికాయలు కొట్టి,కర్పూరం వెలిగించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం శివానంద రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అధికారంలోకి రావాలని, రాష్ట్రం అభివృద్ధి చెందాలని ప్రార్థించామని తెలిపారు.గతంలో వైఎస్సార్ సీపీ నాయకులు తీరుతో కన్నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని, ప్రస్తుతం బాధలు తొలగిపోయాయని సంతోషం వ్యక్తం చేశారు.చంద్రగిరి కూటమి ఎమ్మెల్యేగా పులివర్తి నానిని భారీ మెజార్టీతో గెలిపించుకున్నామన్నారు.టీడీపీ నాయకులు రోసి రెడ్డి, ప్రభు రెడ్డి, చిరంజీవి,మునేంద్ర బాబు, విజయ్ కుమార్, ముని శేఖర్ రాయల్, చిన్నబ్బ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ఎన్డీఏ కూటమి ప్రాధన్యం: జనసేన

విశాలాంధ్ర- తిరుపతి : ఎన్నికల్లో మాత్రమే రాజకీయాలని తరువాత అభివృద్ధే ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రాధాన్యత అని జనసేన నాయకులు ఆరణి శివకుమార్ వెల్లడించారు. నరేంద్ర మోది సహకారంతో పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడులు తోడ్పాటుతో తిరుపతిని అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఎన్డీఏ కూటమి కార్పొరేటర్లు తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరణి శివకుమార్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ స్కీం ఈ నెలాఖరకు ముగిస్తుందని అయితే ప్రాజెక్ట్ పొడిగింపుకు తాము ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ కు రాష్ట్ర ప్రభుత్వ నిధులు తెప్పించి కేంద్ర సహకారంతో పెండింగ్ లో ఉన్న అన్ని పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. గంజాయి, డ్రగ్స్ పై ప్రభుత్వం ఉక్కు పాదం మోపి ఆధ్యాత్మిక నగరంలో గంజాయి వాసన లేకుండా చేస్తామని ఆయన తెలిపారు. యువత తల్లితండ్రులు నిశ్చంతగా ఉండవచ్చని ఆయన భరోసా ఇచ్చారు. టిడిఆర్ బాండ్ల స్కాంపై ప్రభుత్వం విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకుంటదని శివకుమార్ తెలిపారు. జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను భారీ మెజార్టీతో గెలిపించిన తిరుపతి ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటామని ఆయన చెప్పారు. అలాగే టిడిపి కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ, అన్నా అనిత, జనసేన కార్పొరేటర్ కల్పనా యాదవ్ , సికె రేవతిలు మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు కలిసి రావాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ లో ఉంటే కార్పొరేటర్లు బానిస బతుకు తప్ప కనీస మర్యాద ఉండదని వారు అన్నారు. అభివృద్ధి పేరిట మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తీవ్ర అవినీతికి పాల్పడ్డారని వారు ఆరోపించారు. భూమన అవినీతిపై విచారణ ఖాయమని వారన్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అభివృద్ధికి ముందుంటారని అవినీతి దూరంగా నిలుస్తారని వారు చెప్పారు. ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేగా ఆరణి శ్రీనివాసులను భారీ మెజార్టీతో గెలిపించిన తిరుపతి ప్రజలకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యమంలో జనసేన కార్పొరేటర్ నారాయణ, నాయకులు సికె రవి, యాదవ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జూన్ 17 నుండి 25వ తేదీ వరకు

శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర -తిరుపతి : అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్నాయి. ఇందుకోసం జూన్ 11వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, జూన్ 16వ తేదీ సాయంత్రం అంకురార్పణ నిర్వహిస్తారు. వాహన సేవల వివరాలు ఇలా ఉన్నాయి. 17-06-2024 ఉదయం - ధ్వజారోహణం సాయంత్రం - పెద్దశేష వాహ నం18-06-2024ఉదయం - చిన్నశేష వాహనంసాయంత్రం - హంస వాహనం19-06-2024ఉదయం - సింహ వాహనంసా యంత్రం - ముత్యపుపందిరి వాహనం20-06-2024ఉదయం - కల్పవృక్ష వాహనంసాయంత్రం - కల్యాణోత్సవం, సర్వభూపాల వాహనం21-06-2024 ఉదయం - మోహినీ అవతారం సాయంత్రం - గరుడ వాహనం22-06-2024ఉదయం - హనుమంత వాహనంసాయంత్రం - గజ వాహనం23-06-2024ఉదయం - సూర్యప్రభ వాహనంసాయంత్రం - చంద్రప్రభ వాహనం24-06-2024ఉదయం - రథోత్సవంసాయంత్రం - అశ్వవాహనం25-06-2024ఉదయం - చక్రస్నానంసాయంత్రం - ధ్వజావరోహణం బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు, రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి. జూన్ 20వ తేదీ సాయంత్రం 4.30 గంటల నుండి 6.30 గంటల వరకు స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. రూ.500/- చెల్లించి గృహస్తులు(ఇద్దరు) ఈ కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డు, ఒక అప్పం బహుమానంగా అందజేస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు నిర్వహించనున్నారు.

కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కరీకి శుభాకాంక్షలు తెలిపిన కోలా ఆనంద్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సెక్రటరీ, శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఢిల్లీలో కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రివర్యులు, పెద్దలు నితిన్ గడ్కరీని శుక్రవారం ఉదయం ఢిల్లీ లోని వారి నివాసం నందు మర్యాద పూర్వాకముగా కలిసి శ్రీకాళహస్తీశ్వరా స్వామివారి దేవస్థాన శేష వస్త్రం కప్పి, తీర్థప్రసాదాలుతో పాటు పుష్పాల బుకేతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర పరిస్థితులను గురించి కోలా ఆనంద్ తో సమాలోచన చేశారు. పార్టీ అభివృద్ధి కార్యక్రమాలలో చురుగ్గా ఉన్నందున పార్టీ అధినాయకత్వం ఆశీస్సులు ఉంటాయని నితిన్ గడ్కరీ పూర్తిగా భరోసా ఇచ్చారు. అందుకు కోలా ఆనంద్ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

సత్యవేడు నుంచి ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ తరలింపు

- డైరెక్టర్ ఉత్తర్వులపై ఆందోళన చెందుతున్న స్థానికులు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడులో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అనుబంధంగా ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ స్టడీ సెంటరు తరలిపోతోంది.ఈ మేరకు బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ స్టడీ సెంటర్ డైరెక్టర్ ఎల్వికె రెడ్డి జారీ చేసిన ఉత్తర్వులు కళాశాల అధికారులకు అందాయి. దీంతో ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ఇక్కడ నుంచి తరలిపోవడం పట్ల స్థానికులు ఆందోళన చెందుతున్నారు.దీనిపై వివరాలు పరిశీలిస్తే 1986 సెప్టెంబర్ 15వ తేదీన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ స్టడీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న దాసు హయాంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.అప్పటినుంచి దాదాపు 38 సంవత్సరాల పాటు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ కొనసాగుతోంది.ఇంటర్ పూర్తి చేసుకొని పై చదువులు చదువుకోలేని వారు,ప్రైవేటు,ప్రభుత్వ సంస్థలలో పని చేస్తూ డిగ్రీ పట్టా పుచ్చుకోవాలన్న తపన పడే వారికందరికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం స్టడీ కేంద్రం ద్వారా వారి కలలు నెరవేర్చుకునే అవకాశం ఉంటూ వచ్చింది.ఈ నేపథ్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు అయిన తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ను ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి డిగ్రీ కళాశాలకు అనుబంధంగా మార్చడం జరిగింది.ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చదువుకునే వారు ముందుగా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు.అర్హత సాధించిన వారికి స్టడీ కేంద్రంలో వారానికి ఒకరోజు తరగతులు నిర్వహిస్తూ పాఠ్యాంశాలపై బోధన చేయడం జరుగుతుంది.ప్రతి ఏడాది సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అనుబంధంగా కొనసాగుతున్న ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో దాదాపు 80 నుంచి 100 మంది డిగ్రీ పూర్తి చేసుకొని బయటకు వస్తున్నట్టు అధికారులు పేర్కొంటున్నారు.ఇందుకోసం కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ పర్యవేక్షణలో స్కావెంజర్,అటెండర్,పలువురు బోధనా సిబ్బంది ద్వారా ఓపెన్ యూనివర్సిటీలో చేరుతున్న విద్యార్థులకు బోధన ప్రక్రియ కొనసాగుతోంది.గత 38 సంవత్సరాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ కేంద్రం ద్వారా వేలాది మంది విద్యార్థులు డిగ్రీ పట్టాలు పుచ్చుకోవడం గమనార్హం. దీంతోపాటు సరిహద్దు ప్రాంతంలో సత్యవేడు ఉండటం వల్ల స్టడీ సెంటర్ కొనసాగడం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ద్వారా డిగ్రీ పూర్తి చేసుకోవాలన్న తపన ఎంతోమందికి నెరవేరుతుంది.అయితే ఇంతటి ప్రాధాన్యత ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ఇక్కడి నుంచి తరలించి ఎస్వి ఆర్ట్స్ యూనివర్సిటీలో కలిపేస్తూ సంబంధిత స్టడీ సెంటర్ ఉన్నతాధికారులు మేలో ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై స్థానికులు సర్వత్రా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దీనిపై స్పందించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ఇక్కడి నుంచి తరలిపోకుండా తగిన చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.